# ఉద్యమ సాఫల్యం!

[ఒకానొక క్లబ్బు: ఒక హాలు, నాలుగు కుర్చీలు మధ్య ఒక టేబులూ. కొందరు చీట్లపేక ఆడుకుని అప్పుడే బైటికి వెళ్ళిపోతారు. విశ్వమూ, లోకనాథమూ మాత్రమే ఎదురు కుర్చీలలో కూర్చుని యింకా ఆడుకుంటూనే ఉంటారు. రామం ఆదుర్దాగా వచ్చి యిద్దరి మధ్యనూ కుర్చీలో కూలబడతాడు.]

రామం: కొంప లంటుకుంటున్నాయి. కొంప లంటుకుంటున్నాయ్.

విశ్వం: ఎవరికొంపలూ!...ఎక్కడ!

రా: ఎక్కడేమిటి! తగలబడి మనమంతా చచ్చిపోతున్నాం.

వి: ఎందుకనిరా, ఏమిట్రా అసలు!

రా: ఏమిటేమిటి? మీ రింకా యిక్కడ క్లబ్బులో కూర్చుని తాపీగా చీట్లాడుకుండే సమయం పోయింది. మనమంతా ఆహుతి ఐపోతున్నాం.

వి: అసలు విషయం చెప్పవేంరా. నీకేమైనా పిచ్చెత్తి...

లోకనాథం: అలాగే ఉంది వాలకం చూస్తాంటే...

రా: వాలకం కాదురా బాబూ, అంతా బాగా వినండి; యీ విషయాన్నంతా శ్రద్ధగా చెవులు నిక్కించి వినండి!

లోక: పొడిగించి, వెడల్పించి వింటాం - తెముల్చూ, అదేమిటో!

రా: మనమంతా చచ్చిపోతాంరా భాయ్!

వి: } విడిశావ్ - ఇంతేనా - నీ తల
లో: } కాయ.

రా: ఎందుకని అని అడగరేంరా. మీ ప్రాణాలు తోడెయ్య.

వి: ఎందుకో నిన్నడిగే దేమిటోయ్! చచ్చిపోతామని మేం పుట్టకముందే మా కందరికీ మా తాతమ్మే చెప్పాడు.

లోక: అసలు ఆ సమాచార మేమిటో విడుదల చేయరా నోట్లోంచీ!

రా: ఇవ్వాళ ఆడవాళ్ళ క్లబ్బులో ఒక తీర్మానం ప్యాసైంది.

వి: ఇంతేనా!

రా: ఇంతేనా? ఇంతా అంతా తీర్మాన మనుకున్నా వేమిటి! బ్రహ్మాండాలు బద్దలయ్యేటంత పెద్ద తీర్మానం, ఆటంబాంబులాంటి తీర్మానం! ఆ తీర్మానం కొద్దికొద్దిగా, కొబ్బరిముక్కల్లాగా తుండే తుండెలుగాచేసి చెప్పాల్సిందేకాని, ఒక్కమాటు చెప్పటానికి మన నోళ్లు పట్టవురా.

వి: పట్టవ్; - పోనీ, ఆ తుండెలే కానీయ్.

## "జ్వాలా శాస్త్రి"

రా: ఆడవాళ్లకి ఉద్యోగాలు కావాలిట! ఉద్యోగాలు!

లో: అవును, కావాలి.

రా: ఎందుక్కావాలి?

లో: వాళ్ళకీ కొంత ఆధరువు దొరకాలి.

రా: మన నోట్లో కరక్కాయలు పడాల్సిందేనా!

లో: అని ఎవరంటారు?

రా: ఆడప్రపంచం, మొగ ప్రపంచంతో అన్నది, అంటున్నది.

వి: నీ మొహం! నీ కసలు అర్థం కాలేదు.

రా: నీ మొహానికర్థమైనట్లు! వినండి నేం చెబుతున్నా. ఉద్యోగాలు ఎక్కడ, ఏ డిపార్టుమెంటులో ఖాళీ అయినా, ముందర ఆడదరఖాస్తులకే ప్రాధాన్యమిచ్చి, మిగిలి వుంటే మొగదరఖాస్తులను చూడవలసిందిగా చట్టం ప్యాసుచెయమని, ఆడవాళ్లు కైఫీయతు పంపిస్తున్నారు.

వి: ఈ కైఫీయతులకేం లేవోయ్!

రా: ఎంతమాట! ఆడవాళ్లు, ఆడ క్లబ్బులో, ఆడ ఉద్యోగాలకోసం ఆడ దరఖాస్తులకు అగ్రస్థాన మివ్వమని ప్యాసు చేసిన తీర్మానం అంత తేలిగ్గా ఉందనుకున్నావా!

వి: నీకేమైనా బరువుగా వుందేమోకాని, యివన్నీ ప్రభుత్వం లెక్కచేస్తేకదా!

లో: చేస్తేమాత్రం తప్పేమిటి అంటున్నాను. ఆ తీర్మానాన్ని మనంకూడా బలపర్చి అమలుపరిచేట్టు చూడాలి.

రా: ఒక చెంబెడుకూడా తీసుకొచ్చి యిస్తాను. అది మెడకేసి ఉరితీసుకునిచావు!

లో: నాకంత కర్మం పట్టిందోయ్!

రా: పట్టకపోతే యీ పోరాటంలో శత్రుపక్షం వహిస్తావని కల్లోకూడా అనుకోలేదు.

వి: ఆడజాతి మొగజాతికి మిత్రపక్షం కానీ శత్రుపక్షం కాదురా రామం!

రా: అక్కడే మీరంతా పొరపాటు పడుతున్నారు. పప్పులో కాలు వేస్తున్నారు. ఆడవాళ్ళు మిత్రపక్షంగా ఉన్నన్నాళ్లూ వాళ్ల బాగే మన బాగనీ, మన బాగే వాళ్ల బాగనీ అనుకున్నాం, అర్థం చేసుకున్నాం. కానీ, యీనాడు మన స్వత్వ రక్షణకే ప్రమాదం సంభవించి, మనకు నిలవనీడలేకుండా చేద్దామని వీళ్లు చేస్తూన్న అఘోరప్రయత్నం చూస్తూంటే, కడుపు భగభగా మండి, కళ్లు గిరగిరా తిరిగిపోతున్నాయి.

లో: అంతే గాని, స్త్రీజాతిని మనం ఎంత బాధపెట్టి బానిసల్ని చేశామో గ్రహించలేక పోయ్యావుకదా. ఇవ్వాళ స్వరాజ్యమొచ్చిన యిన్నేళ్లకు ఆడవాళ్లకు ఉద్యోగాల్లో ప్రోత్సాహం దొరుకుతూందీ అంటే అది మన ప్రభుత్వానికే గర్వకారణం!

రా: అందుకని మన పీకల్ని నులిమేసి, ఒట్టి జంతువుల్ని చేసి, మనమీద సవారీచేస్తామంటే సహిస్తావా నివ్వు?

లో: మన మెప్పుడూ జంతువులం కాము.

రా: ఎందుక్కాము? ఇంత చదివినా ఉద్యోగాలు లేక, కుంటిల్లో గుర్రాలు తోలుకుంటూ యీ క్లబ్బుల్లో తిరుగుతూ కూర్చుంటే, చివరికి ప్యూను ఉద్యోగానికైనా తయారవుతూంటే, ఎవరికీ దయాదాక్షిణ్యాలు లేకపోతూం డెనే! ఈ ఆడ జనాభాకే ముందర ఉద్యోగాలివ్వడంవస్తే, అన్ని ఉద్యోగాలూ వాళ్లే కొట్టేసి, మనకు బంట్రోతు ఉద్యోగాలు తప్ప మిగల్వురా లోకనాథం!

లో: మనమిట్లా గాడిదలు కాస్తున్నామని మన తోటి మానవులు - స్త్రీజాతినికూడా యీబాధలు పడమంటావురా.

రా: నివ్వూ ఆడదానివై పుట్టాల్సింది.




బహిష్టు!

ఎంతకాలం నుంచి నిలిచి పోయినా 'కుమారి' (Tabs) శీఘ్రంగా తిరిగి దక్కపర్చును. Plain రు. 3/- Special రు. 5/-

Extra - Special రు. 8/- (వి. పి. అదనం)

Mrs. DEVEE, F.D.S. (M.P.)
Calcutta-40.

ఈ క్రిందిచోట దొరకును :—

INDO MEDICAL SUPPLIES,
29, Vaidyanadha Mudali St.,
G.T., Madras,

లో: నీకు ఉద్యోగం దొరకలేదని, స్వార్థంతో అక్కసుపడితే లాభంలేదోయ్ - నేను సానుభూతి చూపిస్తున్నా.

రా: ఏడిశావు. నివ్వు మాతోపాటే ఉద్యోగంకోసం కడుపు కట్టుకుని ఊరూరా తిరుగుతూన్న గ్రేడ్యుయేటువని మర్చిపోబోకు!

లో: ఈ స్వార్థంతోనే మనం స్త్రీజాతిని హీనంచేశాం.

రా: ఇప్పుడు వాళ్లను గానంచేసి, అంతకన్నా హీనుడివవుతావు!

వి: రామం! లోకనాథం చెప్పే మాటలు ఆలోచించతగ్గవిగానే ఉన్నాయోయ్.

రా: ఒకేయ్, నాకడుపు మండిపోతూంది. నా కెదురుచెబితే మిమ్మల్నంతా చితకకొంతాను.

లో: నివ్వు తన్నినా సరే, గుద్దినా సరే ఒక్క అఘుంఠసత్యం అందరూ ఒప్పుక తీరాలి. అది ఏమంటే - స్త్రీ అనగా అబల! అబల అంటే బలంలేనిదని అర్థం. అందువల్ల ఆమెరక్షణకోసం తగిన చదువులూ, ఉద్యోగాలూ అన్నీ సమకూర్చడంలో మన చేతయినంతవరకు సహాయం చేయాలి.

రా: లోకం! నీకు పెద్దగుమ్మడికాయంత తలకాయిఉన్నా, ఆలోచనాశక్తి అరంగుళంకూడా లేదురా?

వి: ఎవరెట్లాపోతే మనకేం రామం; ఉద్యోగాలు యివ్వటమంటూవస్తే మనకూ లేకుండాపోవుతే - నలుగురితోపాటు నారాయణ!

రా: నలుగురికీ, బుద్ధి గడ్డిని తిననియ్యొద్దని హెచ్చరికలుచేసి, అందరినీ నిద్ర లేపాల్సిన బాధ్యత మనపైనే ఉంది.

లో: నీకంటే తెలివిగలవాళ్లే నన్నాసుత్తై కూర్చుంటే నివ్వేవో...


వి: మహాచేస్తానంటావేమిటి! లోకంతీరు మార్చటం చాలా కష్టం.

రా: ఆడవానివల్ల మనమంతా పడుతూన్న అవమానాన్ని అరికట్టాలి. ఇంకా పెద్ద ఉద్యోగాలు వాళ్లకే వస్తే మనం పడే పరాభవం ద్రౌపదికూడా అలనాడు పడి వుండక పోవచ్చు. ఇదంతా ఆ ఆడదాని శక్తి!

వి: ఊరా కొత్తుల కేం లేవోయ్, బ్రిడ్జ్ రెండో ఆట ప్రారంభిద్దాం నివ్వుకూడా కలుస్తావా:

రా: (పైకి చూస్తూ) - మీ రింకా ఆడదాని అహిమహి రావణశక్తిని అణుమాత్రం అర్థంచేసుకోలేదు. నా కివ్వాళ అన్నమే సయించలేదు - మీరు బ్రిడ్జ్ ఆడినా, లిటరేచర్ ఆడినా ఏం సయిస్తుంది కనక. నా బాధ...

వి: నిజంగానా! అయితే రామం! యివ్వాళ నీకేమైనా క్రొత్త అనుభవం...



జైనమత ప్రవక్త మహావీరునికి ముందు వచ్చిన తీర్థంకరులలో పదమూడవవాడైన అంశునాథుడు నిర్వాణం చెందిన స్థలంలో జైన దేవాలయం (సారనాథ్)

—ఫోటో: సి. సీతారాం.

# ★ ఉద్యమ సాఫల్యం ★

రా: అనుభవాని కేంలే...యిన్నేళ్ళనుంచీ, యిన్నాళ్ళనుంచీ, యిన్నూళ్ళలో జరిగిన అనుభవం దెబ్బలు దెబ్బలుగా పడివున్నది చాలదూ... నే నెట్లా మీ అందరి మంచికోసం నీరైపోతున్నానో, నిద్రలేక అలమటిస్తున్నానో తెలిస్తే - మీ మెదడు యీ కలికాల దోషం వల్ల పాచిపట్టుతుందా — ఛీ!

లో: రామం! ఆడదాన్ని చూసి, వాళ్ళ తీర్మానాలు చూసి ఎందుకూ అల్లా బెంగపడతావ్!

రా: ఓరి వాజమ్మల్లారా!—యింకా మీరు అడుగునపడి ఆడది చేసే అత్యాచారాలు, దౌర్జన్యాలు గ్రహించలేకపోతున్నారే! ఆడవాళ్ళను బైటికివచ్చి పురుషుల్తోపాటు సమానంగా తిరగొచ్చు: అని అన్నారో లేదో, తంబలు తంబలుగా పార్కుల్లో ప్రదర్శనాలలో, రోడ్లమీద, మీటింగులమధ్య, కాలేజీల్లో, కసరత్తుల్లో ఎక్కడపడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు, ప్రపంచమంతా ఆక్రమించుకుని దివిటీలు వెలిగిస్తున్నారే! మనం నిల్చోటానికి నీడలేకుండా అధికారం చెలాయిస్తున్నారే! మొట్టమొదట పోనీలే అని, ఆడవాళ్లు స్కూళ్లల్లో ప్రవేశించి, కాలేజీల్లో చదువుకోవచ్చు;- అన్నారు. ఇంకేందుకు! మొగ విద్యార్థులు ఎంత తెలివిగలవాళ్ళయినా ఎంత యోగ్యులయినా, లేడీ స్టూడెంటుకే తప్ప ఫస్టుమార్కు రావడంలేదే! దొరికిందే వీలని కళ్ళజోళ్లు తగిలించి రాత్రింబగళ్లూ పుస్తకాలు రుబ్బేస్తున్నారు. ఫైలు కావడమనేది వాళ్ళ జీవితంలోనే ఉన్నట్లు కనపడ్డంలేదే! ఇంతకన్నా అత్యాచార మేంకావాలి?

ఆడవాళ్లు ఉద్యోగాలు చేయవచ్చు; అన్నారు. అప్పుడే పదిమంది మొగాళ్ళు చేసే చాకిరీ, 'కుంయ్! కుంయ్!' అనకుండా చకచకా ఒకర్తే చేసివేసి, 'బాస్' దగ్గర ప్రమోషన్లు తీసుకుంటోంది. ఆడ ఉద్యోగుల్లో, బాధ్యతా, ఓపికా, జాగ్రత్తా ఉన్నట్లుగా మన మొద్దు భాయీల్లో లేవూ అని రుజూచేసి, అధికారులనించి పెద్ద ఉద్యోగాలు చేజిక్కించుకుంటోంది. ఏ "ఫరం"లో చూసినా, ఏ షాపులో కెళ్లినా, ఆడదానికే ప్రాధాన్య మిస్తున్నారు.

నేను షాపులో సామానులందించే ఉద్యోగాని కెళితే, ఆడదాన్ని తీసుకుని నన్ను గెంటేశాడు. టైపిస్టు ఉద్యోగానికెళితే - "మొగాళ్ళు నిద్దర దద్దమ్మలూ; ఆడవాళ్ళకున్న నిజాయితీ మీకు లేదూ; గెట్ అవుట్!" అని బ్రహ్మీసాల మేనేజర్ ఒక్క అవుట్ నామీద వేశ్చేశాడు. ఏమిటో అని చూస్తునుకదా, ఒక ఆడ టైపిస్టు వికపు నవ్వు నవ్వుకుంటూ, హిరణ్యాక్షుడి పతంలాగా నా వెనకాలే నిల్చుని ఉంది.

దారిలో క్రొత్తగా పెట్టిన ఆస్పత్రి కన్పిస్తే, డాక్టరుగారి స్కెతస్కోపుకు దణ్ణం పెట్టి, 'అయ్యా అనాథను, దిక్కులేని వాణ్ణి; కరుణించి, మీదగ్గర కంపౌండరుగా నన్ను చేర్చుకోండీ'—అని అడిగాను. ఆ యమరాజ సహోదరుడు "మొగవెధవ అనాథ ఎందుకవుతాడు? నా రోగులందర్నీ బాగా చూడ్డానికి ఆడ కంపౌండర్లయితేనే శ్రేష్ఠం. మొగకంపౌండర్లు పొగరుబోతుగా వుండి మందులుకూడా సరిగా కలిపియివ్వడం లేదూ" అన్నాడు. విసిగి, వేసారి, 'అయ్యా, నేను ఆడదాన్నయ్యే మార్గమేదన్నా ఉంటే సెలవిస్తారా' అన్నాను. "శాస్త్రజ్ఞులు ఆ మార్గాలే యోచిస్తున్నారు. ఒక పుష్కరం దాటింతర్వాత మందులు కూడా తయారీకావచ్చు. అప్పుడు రా. చికిత్స చేస్తాను" అని వాగ్దానం చేశాడు) ఇంత ఘోరం ప్రతి పురుషపుంగవుడికీ జరుగుతూ, దేశంలో మొగవాడికి భద్రతా, శాంతీ, లేకుండా పోతూంటే, యీవిధంగా కావుర్లు కమ్ముకొస్తూంటే, చీమ కుట్టినట్టు కూడా మీ కెవరికీ ఎందుకులేదూ అంటున్నాను!

వి: రామం, ఏమో అనుకున్నాగానీ, నీవు చెప్పేబాధలు వింటూంటే, నా బాధలు కూడా జ్ఞాపకమొచ్చి ఏడవాలని బుద్ధి పుడుతూందిరా.

రా: ఏడుపేమిటి, ఆత్మహత్య చేసుకుందామని నామీద నాకే రోత పుట్టుకొస్తూంటే!

వి: నిజమే. ఎవరైనా మాడు. ఆడదాన్ని చూస్తే 'ఏమమ్మా!' అని నెమ్మదిగా అంటారు. మనల్ని చూస్తే "ఏం?" అని కుక్కల్ని విదిలించినట్లు విదిలిస్తారు. సాహిత్యంలోకూడా, స్త్రీ ప్రణయకలాపం ప్రారంభిస్తే అది అమరప్రేమకు లక్షణం అన్నారు. ఆపనే మొగాడు మొదలెడితే రావణాసురుడి రాక్షసకృత్యం అన్నారు.

రా: అందుకే - డౌన్విత్ లిటరేచర్!!

వి: ఆడవాళ్ళ్ని 'అబల' 'అబల'అని పక్షపాతపు పేర్లుపెట్టి, ప్రతికవీ, రచయితా కూడా స్త్రీలనే వెనకేసుకొస్తున్నాడు.

రా: 'అబల' అనేమాట ఉన్న డిక్షనరీలన్నీ కాల్చి పారేయాలి.

వి: సమాన హక్కులు వచ్చింతర్వాత కూడా, యింకా అబల అని ఎందుకనాలి.

రా: ఏమిరా లోకం! చెల్లంకొట్టినరాయిలాగా మాట్లాడవేంరా మొద్దూ!

లో: శొంఠికొమ్ములాంటివాడివి నివ్వుండగా నేనెందుకూ మాట్లాడ్డం.

రా: నేను చెప్పినవన్నీ నిజమేనని ఒప్పుకుంటావా లేదా?

లో: ఒప్పుకోకపోతే నన్ను పిప్పిపిప్పిగా తినేశేయవు?

రా: ఐతే త్రికరణశుద్ధిగా, మా కష్టాలే నీకష్టాలుగా భావించి, మాతోపాటు కృషి చేస్తావా లేదా?

వి: మనమంతా పెద్ద ఉద్యమాన్ని లేవదీయాలి.

లో: ఏమని?

వి: మన కనీసహక్కులు మన భారత రాజ్యాంగంలో నిలబెట్టుకోడానికి.

రా: రోజూ జరిగే ఈ అవమానాలనించి రక్షింపబడటానికి.

వి: స్త్రీ పురుష భేదం లేకుండా రాజ్యం సాగించకపోతే, స్త్రీకి ప్రత్యేక హోదాలూ, గౌరవాలూ యిచ్చినట్లైతే భారతదేశంలో ఉన్న పురుషులెవ్వరూ యీ ప్రభుత్వానికి, ఓట్లు వేయబోరూ అని.

లో: మన నాయకులు యీ ఆందోళనలేమీ లెక్కచేసేట్టుగా లేరు. పార్లమెంటులో అందరూ స్త్రీలకే గౌరవమిచ్చే చట్టాలు ప్యాసుచేస్తున్నారు.


## బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిసర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మానువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చలవనిచ్చును. "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 3-8-0. 3 సీసాలు రు. 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/- లు. ఇది పనిచేయదని నిరూపించిన రు. 500/-

GENERAL LABORATARIES,
(H. O) P. O Rajdhanwar, (H. Bagh).



ప్రఖ్యాతమైన నంజనగూడు షడ్రసాది వారి
అగత్యమైన కుటుంబ ఔషధములు
కాస్మస్ — కస్తూరి మాత్రలు,...సీసా 0-8-0
కర్జక్ — గోరోజనే మాత్రలు... .. 0-8-0
బాలక్స్ — విరేచనమగుటకు మాత్రలు... 0-6-0
మా మందుల పూర్తి జాబితాకు వ్రాయుడు
యునైటెడ్ కన్సర్న్, బందరు వీధి, మద్రాసు-1. విజయవాడ.

రామం: ఓరి తెలివి మధ్యస్థం ! ఆ వినాయకులు మన్నేం చేస్తారోయ్. వీరేశలింగం పంతులుగారు యాంటీనాచి ఉద్యమం లేవదీసినట్టుగా, మనం యాంటి ఫీమేల్, యాంటీ లేడీ సంఘాలు లేవదీసి మనమే నాయకులమనే పేరు దక్కించుకోగలం !

వి: మన రామాన్నే యీ సంఘాలకి నాయకుడుగా నిలబెట్టినట్లైతే, దుమ్ము దుమారం లేపి ఊకలో దంచి, సోడాపొంగు కలిపి అందర్నీ కార్యోన్ముఖుల్ని చేశేస్తాడు...వీణ్ణే కనక యీ తఫా ఎన్నికల్లో గెలిపించామంటే - పార్లమెంటులో కూర్చుని, హాలంతా బద్దలయ్యేట్లు కేకలు పెట్టి, ఆడవాళ్లుచేసే ప్రతి కుతంత్రానికీ ప్రతిపక్షం వహించి - ఓడించేస్తుంటాడు.

రా: ఐతే మన సంఘం పేరేమని వుండాలి!

వి: 'మొగ గ్రేడ్యుయేట్ల సంఘం' అంటే బాగుండదూ! అప్పుడు ఆడగ్రేడ్యుయేట్లకు ప్రవేశం లేకుండా చేయచ్చు.

రా: ఒక్క గ్రేడ్యుయేట్లేకాదు - ప్రతి మొగపురుగునూ రక్షించడం పురుషజాతి ధర్మంగా ఉండాలి. మొగ నిరుద్యోగుల సంఘం అని పెడితే?

లో: అప్పుడు ఉద్యోగమొచ్చిన ప్రతివాడూ సభ్యత్వానికి రాజీనామా యివ్వాల్సి ఉంటుంది. అందువల్ల ఎల్లాంటివాళ్లకైనా వయసుతో, వృత్తితో, చదువుతో పనిలేకుండా పురుషుడైతే చాలు మెంబరు కావడానికి అర్హత ఉండేట్టుగా- పురుష సంఘాలూ అని పేరు పెట్టాలి.

వి: అయితే పెట్టవారి మొగుళ్లూ, ఆడంగికేకుల అబ్బయ్యలూ, ఆడజాతిని అభిమానించే పంచమదళంలాంటి మొగుళ్లూ యీ సంఘంలో ప్రవేశించకుండా ఆంక్ష విధించాలి.

రా: అసలు వివాహితులకి చోటే యివ్వకూడదు.

లో: ఇవ్వకపోతే మీకు మెజారిటీ రాదు. కుప్రజనాభా ఎంత వున్నా సంఘానికి పలుకుబడి కలగదు. అసలు ఆడ ప్రపంచంతో నిత్యం సంబంధం వుండే వివాహితులే 'పీడిత భర్తల వర్గము', కనుక - సంఘాన్ని పైకి తెస్తారు.

రా: మన సంఘాల్లో ఐకమత్యం చెడగొట్టాలని ఆడవాళ్ళుకూడా వేషా లేసుకుని వచ్చి సభ్యులైతే ప్రమాదంకదూ.

వి: సభ్యులుగా చేరదల్చుకున్న ప్రతి వ్యక్తీ మొగాడేనని డాక్టరు సర్టిఫికేట్ తెమ్మంటే సరి!


లో: దానివల్ల చాలా ప్రమాదాలు ఉన్నయ్. యీ రోజుల్లో సర్టిఫికేట్ ఎవరైనా యిస్తున్నారు. అంతదూరం పోవద్దు.

వి: సి. ఐ. డీలని పెడితేనో...

లో: మనలో మనకే అనుమానం హెచ్చౌతుంది. ఎందుకూ? మన ఆదర్శాల కోసం నడుం కట్టుకుని పనిచేస్తామనే స్త్రీలను కూడా మన సంఘాల్లో చేర్చుకుందాం.

రా: నే నొప్పుకోను.

లో: దానివల్ల మనకు చాలా లాభాలున్నయ్ రామం! పాతకాలపు అమ్మమ్మలూ, నాయనమ్మలూ, జేజెమ్మలూ అంతా మనపక్షం వచ్చేవాళ్లే. ఈ రోజుల్లో



# ★ ఉద్యమ సాఫల్యం ★

ఆడవాళ్లు ఉద్యోగాలు చేయటాలూ, చదువులు చదువుకోటాలూ, మొగవాళ్ళతో చెట్టపట్టాలు పట్టుక తిరగటాలూ, యిష్ట పడిన వాళ్ళ పీవాట్లు పెడుతున్నారు. కనక, వాళ్లని చేరదీసి, గౌరవమిచ్చి మన సంఘంలో చేర్చుకున్నామంటే, ఏ తీర్మానం వాళ్ళు ప్యాసుచేసినా, ఆ తీర్మానాన్ని ఖండిస్తూ యింకో తీర్మానం మన అమ్మలచేత వ్రాయించి, యిద్దరికీ తంపిపెడితే - ప్రభుత్వంవారే అంటారు కదా "వీళ్లా ఆడవాళ్ళ ఒద్దంటున్నారూ, వీళ్లలో ఏకమత్యం లేకపోతే మేమేం చేస్తామూ!" అంటారు.

రా: ముసలమ్మలు మాత్రం మనమాటలు వింటారంటావ్.

లో: ఓ దివ్యంగా వింటారు. 'అమ్మమ్మా! చూశావా యీ కాలంలో ఆడవాళ్లు ఎంత నీటుగా వున్నారో! నివ్వన్నా కొంత బుద్ధి చెప్పమ్మ' అని మనం అడిగితే, "అట్లో సుట్రా మనుమడా! మా కాలంలో యింత విచ్చలవిడిగా తిరగటం లేదురా. మాయ కాలం వచ్చింది" అని మన ఉద్యమాన్ని బలపరుస్తుంది.

రా: భలే ఎత్తువేశావురా! నివ్వు నిజంగా పురుషులో కానికి లోకనాధాని వేరా!

వి: ఆంధ్రుల్లో కలిసిరాక తగూలాడు తుంటుంటే చీతున్నారు పెద్దగారు! "వీరంతా కలిసి రాకపోతే నేనేం చేస్తానూ" అన్నాడు...అంతే.

రా: లోకనాధం జిందాబాద్! నివ్వే నాయకుడివిగా ఉండేటట్లా యీ పురుష సంఘాలకి.

వి: సత్వరమే మనం కొన్ని కరపత్రాలు అచ్చువేయించి, ఒక మీటింగు యీ క్లబ్బు ఆవరణంలో పెట్టి కార్యరంగంలోకిదిగాలి!

రా: ఇప్పుడే రాసేయండి. వేరే దిగటం ఒక్కడం అనేది ఉండకూడదు.

వి: లోకనాధం! మా అందరికంటే అలో చనా పరుడివి ప్రాతగాడివి, నువ్వే నిబంధనల ప్రతి ఒకాటీ, సభ్యత్వపు ప్రవేశ దరఖాస్తు ఒకాటీ, మన ఉద్యమంయొక్క ఆదర్శాలపట్టీ ఒకాటీ అన్నీ ముసాయిదా రాస్తే అవ్వి యీ సాయంత్రమే అచ్చు వవేట్టుచూసి, రేపు దినపత్రికల్లో పెద్దపెద్ద పేర్లల్లో మనమంతా పడిపోదాం.

రా: చాలా ఘాటుగా, మొహమాటాలు లేకుండా రాయండి...

వి: రామం నివ్విక్కడ ఎవరూ రాకుండా కాపలాకాస్తుండు పదిమంది వచ్చిపోయ్యే చోటాయను: లోకనాధం, నేనూ, ఎవరూ చూడకుండా ఆఫీసురూంలోకెళ్ళి కూర్చుని వ్రాస్తుంటాం. పద.

[లోకనాధం, విశ్వం, పేబులో కలం, కాగితాలూ తీసుకుని ప్రక్కగదిలోకి వెళ్తారు. రామం పచార్లు చేస్తుంటాడు. కొద్ది సేపు నిశ్శబ్దం. మిస్. మార్గో గోపాలరావు ప్రవేశిస్తుంది. చిన్నవయసే. కళ్ళకూ కాళ్లకూ జోడూ; 'పోండు - పేగూ'తో టకటకా వస్తుంది. ఖాళీఅయిన కుర్చీలో అనుకుని కూర్చుంటుంది. రామం ఆమెను చూసి, గుప్పెడి బిగపట్టి, టేబిల్ మీద ఒక గుద్దు గుద్ది, ఆమె ప్రక్కనే అనుకుని ఉన్న కుర్చీలో పెద్దశబ్దం చేస్తూ కూలబడతాడు. మార్గో గోపాలరావు రామాన్ని చూస్తుంది.]

మా: మొగవాళ్లకు సిగ్గుండదు.

రా: ఆడవాళ్ళకు సిగ్గేలేదు.

మా: సిగ్గుంటే యిల్లా ఎప్పుడూ వుండరు.

రా: సిగ్గులేకపోతేనే యిల్లా తెగిస్తారు.

మా: ఆఁ, ఎవరికుందో, ఎవరికిలేదో, యిప్పుడు తెలుస్తూనేవుంది.

రా: అదే! బాగానే తెలుస్తాంది.

మా: నేనేదో అనుకుంటూంటే దానికి సమాధానం చెప్పమని ఎవరూ అడగలేదు.

రా: నేనేమీ నీకు సమాధానం చెప్ప లేదు.

మా: నేనేదో మాట్లాడుకొంటూంటే నీకెందు కొప్పూకు!

రా: నేనుతప్ప మనిషి పురుగులేని యీ హాలులో నీవు మాట్లాడుతూంటే ఎవరితో మాట్లాడుతూన్నట్లు.

మా: ముక్కుకి మనిరాసుకకూర్చుని, అన గొచ్చినవాళ్లని తిట్టినట్టుంది యీ వాలకం!

రా: ఆ ముక్కుకు మసిరాసుక కూర్చున్నది కథలోకూడా ఆడదేకాని మగాడు కాదు.

మార్గో: మొగాళ్ళకు సిగ్గనేదేవుంటే ఒంటరిగా ఆడది కూర్చునివుంటే విడిగా బోలెడు కుర్చీలుండగా, నా కుర్చీప్రక్కనే ఎందుకూర్చోవాలి.

రా: ఈ కుర్చీమీద కూర్చోకూడదని ఎక్కడన్నా వ్రాసివుందా. అసలు నిన్ను ఒంటరిగా కూర్చోమని ఎవరు చెప్పారు?

మార్గో: చెప్పక్కరలేదు. నాగరకత తెల్సిన ప్రతిమగాడికీ యీ రూల్ తెలుస్తుంది.

రా: ఆడదానికూడా ఒంటరిగా కూర్చోమని నీ నాగరికతా బోధించలేదు.

మార్గో: ఇది నా స్వేచ్ఛ! నివ్వెవడివి నాకు చెప్పడానికి.

రా: ఇదీ నాస్వేచ్ఛ! నివ్వెవరు నాకు చెప్పడానికి?

మార్గో: బ్రూట్స్‌తో మాట్లాడ్డం అవి వేకం.

రా: నీకా అవివేకం ఉంది కనకనే నీకు అందరికన్నా పెద్ద బ్రూట్‌వి.

మార్గో: ఏయ్, మాటలు సరిగా రానీయ్ నే నెవర్నో నీకేమైనా తెల్సా!


జీవితమును

మలబద్ధకము

భారముగా చేయనీయకండి




తలనొప్పులు, కోష్టబద్ధకము, అకలిమాంద్యము, నిస్పత్తువ, మందగొడి తనము జవన్నీ శరీరములోని అదరిబద్ధకము సర్వసాధారణముగ వచ్చును. కాని మలబద్ధకము మీ జీవితాన్ని పెద్ద భారముగా చేయవలసినది లేదు. బ్రూక్‌లాక్స్ సేవించగనే తిరిగి సత్తువ చేకూరును. రుచికరమైన యీ చాకొలెట్ విరేచనకారి మలాశయము స్వేచ్ఛగా కదలిక అవసరమును తప్పక నిరపాయముగా తీరింగొట్టును. ఈ రాత్రి ఒక చిన్న ముక్క వేసుకొండి. రేపు ఎంత తేలికగా, ఎంత చురుకుగా వుంటుందో గమనించండి. కాని తప్పక మీరడిగేది బ్రూక్‌లాక్స్ అని జ్ఞాపకం వుంచుకోండి.

బ్రూక్‌లాక్స్

మిమ్ము రాత్రికి రాత్రి

సరిదిద్దును

(శ్రేష్ఠ ఔషధ [illegible] నిర్మాతలు)

ఏజెంట్లు:

[illegible] 99 A, [illegible] మద్రాసు 1.

రా: షటప్! తెలపోడు, నే సెవర్నో, నీ కింకా తెలీదు.

మా: ఏం! నివ్వెవరివేం! ఘబో!

రా: నేనా! నేను మొగాడిని; విడిచేసిన ఆడదాన్ని కాదు.

మా: నేను విడిచేస్తేయేం, విడిచేయకపోతే ఏం! నా సౌఖ్యం నీకెందుకూ!

రా: మరి నీ కెవడిచ్చాడూ యీ స్వతంత్రం. నోటికొచ్చినట్లు అంటు న్నావ్? తోటి స్టూడెంటునంటే ఎవ్వడూ సహించడు. స్టూడెంటుయొక్క గొప్పతనం బ్రహ్మగాడికూడా తెలీదు - జహుశా!

మా: నేనూ స్టూడెంటునే - కాలేజీలో ఏం. ఏ చదివాను.

రా: నేను బి.యస్సి అనర్సు చదివి ఫేల్ అయిన విద్యార్థిని. తెల్సా నన్ను బ్రూట్ అంటావే

మా: బి.యస్సి అనర్సు ఎవరూ తప్పరు. అందుకే బ్రూట్ అనాలి.

రా: మొగాళ్ల క్లబ్బులోకి ఆడవాళ్ళు బ్రూటైతే కానీ రారు.

మా: నాకు రావడానికి అధికారంవుంది. నేను ఒచ్చాను.

రా: అయితే నీవు మొగదానివై వుండాలి. లేదా ఆడవాడివేనా అయుండాలి.

మా: షటప్!—

(మార్గోవారావు లేచి, రాముణ్ని లెంపకాయ కొడుతుంది.)

రా: ఓరేయ్ లోకనాథం! ఓరేయ్ విశ్వం! రాండిరో యిక్కడొక ఆటకి వచ్చి దౌర్జన్యం చేస్తోంది.

(లోకనాథం - విశ్వం యిద్దరూ క్లైటికి ఆదుర్దాగా వస్తారు. వాళ్లను రాముం చూస్తూ...)

రా: పురుష సంఘాలూ జిందాబాద్!

లో: ఓహో! మార్గోవారావుగారా! అలస్యమైతేనూ రారేమో అనుకున్నాను. ఎంతసేపయిందీ వొచ్చి?

మా: ఏం లోకనాథంగారూ! యీ సైతా నెవరో ఇతన్ని ఒంటరిగా యిక్కడుంచి ఏం చేస్తున్నారూ లోపల? మీ రింకా క్లబ్బుకు రాలేదేమో అని కూర్చునివుంటే నానాహింసా పెట్టాడు నన్ను.

లో: మరేమీ అనుకోకండి. అతను తరాయివాడు కాదు. మన మిత్రుడు రాముం! ఈమె పేరు మిస్; మార్గోవా రావు.

రా: (బాధ అపుకుంటూ) మార్గోవా రావా? అంటే - ఆడదా? మగదా? - ఇంతకూ?

మా: ఇడియట్!...లోకనాథంగారూ

---


## నాలుగు ఔషధములు . కలిసినవి




అనాసిన్ విజ్ఞాన శాస్త్రయుక్తంగా నాలుగు మందులు కలియకతో తయారింపబడినది. త్వరితంగా బాధనివారణ యిచ్చుటకు కారణం ఇందులో కలిసియుండు ఈ ఔషధములే :

క్వైనైన్: అధిక శక్తినిచ్చు ఔషధమని మరియు జ్వరనివారణియని ప్రఖ్యాతిగాంచిన ఔషధ సమ్మేలనం. జ్వరాన్ని తగ్గించడంలో పోటి లేనిది;

2 కపీన్ : బలహీనానికి మరియు చిక్కిపోయి నందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడు చున్నది.

3 ఫినాసిటిన్ : తీవ్రమైన బాధా నివారణి మరియు జ్వర నివారణియని ఖ్యాతిచెందినది.

4 అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్ : ఇది తలనొప్పి, మరియు అలాటి వివిధ బాధలను పోగొట్టుటకు ఉపయోగబడుచున్నది.

వైద్యశాస్త్ర రీత్యా లేక సమ్మేలన శక్తి చేత అనాసిన్ మాత్రం, త్వరితంగాను, నిరపాయంగాను, దృఢంగాను, బాధలనుండి, తలనొప్పి, జలుబు జ్వరం, దంతపు పోట్లు, కండరముల పోట్లు, వాయువు నొప్పులు మొదలగుబాధలను నివారించును.

ఎల్లప్పుడును
# అనాసిన్
బిళ్లలే
కావలెననికోరండి

2 మాత్రలుగల పాకెట్లందును. మరియు 12 మాత్రలుగల ఆవహరించలేని డబ్బాలందును దొరకును.

# ★ ఉద్యమ సాఫల్యం ★

ముఖ్యమైన విషయం మీతో మాట్లాడాలి. ఇటు రాండి.

(మార్గోగోవారావు, లోకనాథం, కొద్దిగా ముందుకువచ్చి రహస్యంగా మాట్లాడుకుంటారు. విశ్వం, రామం, చిత్తరబోతూ ఒకరి మొగా లొకరు చూసుకుంటారు.)

రా: విశ్వం! లోకనాథం పంచమదళంలో వాడు కాదుకదా.

వి: ఏం పాడో! - సందేహంగానే ఉన్నాడు.

లో: (దగ్గరికొస్తూ సంతోషంగా) ఒరేయ్, విశ్వం, రామం! నాకు ఉద్యోగమొచ్చిందిరా మీ కందరికీ యివ్వాళ టీ పార్టీ!

రా: ఎక్కడ?

లో: చెకుముకి రేడియో కంపెనీలో నాకు గుమాస్తా ఉద్యోగం వచ్చింది. నాకు సాధ్యం కానిపని మార్గోగోవారావు ... చేసిపెట్టింది. ఇంక నాకు నిరుద్యోగ సమస్య తీరిపోయింది. ఇహ యింకో ముఖ్య విషయమేమిటంటే మిస్. మార్గోగో... రావు, మిసెస్ లోకనాథం కాబోతూంది. ఈ ఉద్యోగం దొరికేట్లయితే వివాహం చేసుకుందామని షరతు పెట్టుకున్నాం. అందుకోసం మీ కందరికీ టీ పార్టీ!

రా: మరి మన సంగతేమిటి!

లో: అది మనతో తేలేట్టుగా కనపడ్డం లేదు. యీ కల్లబొల్లి సంఘాలతో కా... గడిపితే కూడుపెట్టేదాత ఎవడోయ్!

వి: ఇప్పుడు ఉద్యోగం వచ్చింది క... నీ యిష్టమొచ్చినట్లు అంటున్నావ్.

లో: ఉద్యోగం రాకపోతే మీతో... నేనూ, ఆమె నాకు సాయం చేసిపెట్టి... నామాట నిలబెట్టుకోవాలి.

రా: ఓరి స్వార్థపరుడా! ఇంతదూరం... యిల్లా అంటావుగా!

వి: లోకనాథం నమ్మదగ్గవాడని ... నెప్పుడూ అనుకోలేదు.

రా: నీ కాబోయే భార్యచాత ... తిన్నందుకైనా నామీద కృతజ్ఞత ... కదరా!

లో: ఆమే నిన్ను కొట్టిందో ... ఆమెను కొట్టావో నేను చూశానా ... తెల్పడానికి? ఇద్దరూ సమర్థులే!

రా: లోకనాథం! నివ్వు వెళ్లిపో... మాత్రాన మా ఆదర్శాలకు లోటు వ... మేమేమీ సాధించలేమనీ అ... న్నావా?

లో: నేనేమీ అనుకోవడంలేదు. — ఎక్కువవ్యవధికూడాలేదు. రేపే డ్యూ... జాయిన్ కావాలి. నాకింకా చా... లున్నయ్. వెళ్ళివస్తా. గుడ్ బై.

(ఇంక వినిపించుకోకుండా, లోకనా... మార్గో గోవారావూ వెళ్లిపోతా...)

వి: అభ్యుదయనిరోధక శక్తులు - న... చాలి!

రా: పురుషుల మంచికోసం పెట్టిన ... సంఘాల్లోఉన్న వ్యతిరేకశక్తులు ... చాలి!! (అని పిడికిళ్లుఎత్తి కేక... తుండగా... తెరవాల్తుంది.)






"ఎస్ట్రెలాతో నింప బడినట్లుగా" రాత్రి సమయములో నా కళ్లు దేదీప్య మానముగా యుండును."

ఎస్ట్రెలా బ్యాటరీలు

ఎస్ట్రెలా బ్యాటరీలు తక్కువ ఖరీదులో ఎక్కువ ప్రకాశము నిచ్చి ఎక్కువ కాలము పనిచేయును.

ఎస్ట్రెలా బ్యాటరీస్ లిమిటెడ్.

బొంబాయి-ఢిల్లీ-మద్రాసు-కాన్పూరు-నాగపూరు. కలకత్తా




లల్లూరాం అండ్ కో

(స్థాపితము 1928.)

ఎన్నో సంవత్సరాలుగా మన్నికకు, నాణ్యతకు, సరసమైన ధరలకు ప్రసిద్ధిచెందిన

* ఇనుప పెట్టెలు * ఉక్కుబీరువాలు

* క్యాషు బాక్సులు

లల్లూరాం అండ్ కో

వెలగలేటివారి వీధి, : : విజయవాడ - 1.

"కొత షోరూమ్ - మారుతి సినిమా కెదురుగా."

## గడియారం, వెలగలవస్తువులు రు 4/-లకే!!!



మనోహరమైన సువాసనగల మా పుష్పరాజ్ హేర్ ఆయిల్ 4 సీసాలు రు. 4/-లకు కొన్నవారికి నూనెతో కూడా యీ క్రింది వస్తువులు పంపబడును. ఒక 200 అడుగుల ఫోకస్ గల నికిల్ కేసు టార్చిలైట్, ఒక గోల్డుక్లిప్పు అమెరికన్ ఫౌన్టెన్ కలము, ఒక సిగరెట్ లైటర్, ఒక సన్ గాగిల్సు కంటిఅద్దాలు, ఒక చేతిగుడ్డ, ఒక అందమైన చిన్న డోలీ రిస్టువాచి, లేక ఒక నికల్ కేసు దిట్టమైన మిషనుగలిగి సరియైన గంటచూపే పాకెట్ వాచి. పోస్టేజి రు. 1-12-0. ఇంగ్లీషులో ఉత్తరాలు వ్రాయాలి. వెంటనే ఆర్డరు చేయండి.

**Britania Store (D. 3) 103. Hari Ghosh Street, CALCUTTA.**